




దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 195 బుధవారం 23-07-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## రేవంత్.. హోంగార్డులకు జీతాలివ్వు



**హైదరాబాద్, జూలై 22 :** "పథకాల్లో కోతలు.. మాటల్లో గొప్పలు.. ఢిల్లీకి వెళ్లి జోకుడు కాదు.. నెలాఖరు వస్తోంది.. హోంగార్డులకు జీతాలివ్వు" అంటూ సీఎం రేవంత్ రెడ్డిని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. 22వ తారీఖు వచ్చినా ఇప్పటి వరకు జీతాలు రాక భద్రాది కొత్తగూడెం, మెదక్, మహబూబ్‌నగర్, వనపర్తి, జగిత్యాల, వరంగల్, రామగుండం, వికారాబాద్ జిల్లాల్లో పనిచేస్తున్న హోంగార్డులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ద

చిన్న జీతాలపై జీవిస్తున్న హోంగార్డులు.. చేతిలో చిల్లిగవ్వలేక ఇంటి అద్దె, పిల్లల స్కూల్ ఫీజులు, రోజు వారీ ఖర్చుల కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి నెలా ఇదే తీరు కొనసాగుతోందని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రిగా ఉన్న హోంశాఖలోనే ఇలాంటి దుర్భర పరిస్థితులు ఉంటే ఎలా..? అని ప్రశ్నించారు. వెంటనే హోంగార్డులకు వేతనాలు చెల్లించాలని, ప్రతి నెలా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని హరీశ్ రావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## వచ్చే 3 రోజులు అతి భారీ వర్షాలు!

**హైదరాబాద్, జూలై 22:** ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాగల మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బుధవారానికి ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అలాగే నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గడచిన 24 గంటల్లో వికారాబాద్ జిల్లా తాండూరు, దౌల్తాబాద్, సంగారెడ్డి జిల్లా కంగ్టి, నల్గొండ జిల్లా ఆదిదేవుల పల్లిలో అత్యధికంగా 10 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైనట్లు పేర్కొంది. అలాగే, రాష్ట్రంలోని 585 మండలాల్లో వర్షపాతం నమోదైనట్లు తెలిపింది.



## నేడు యూకే పర్యటనకు ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, జూలై 22:** ప్రధాని మోదీ బుధవారం యూకే పర్యటనకు వెళ్లనున్నారు. ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై అధికారికంగా సంతకం చేయడం, రక్షణ, భద్రతా రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను విస్తరించుకునే చర్యల్లో భాగంగా ప్రధాని మోదీ యూకేలో పర్యటించనున్నారని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. ఈ పర్యటనలో బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో మోదీ భేటీ కానున్నారని చెప్పారు. ఈ పర్యటనకు మోదీతో పాటు కేంద్ర వాణిజ్య మంత్రి గోయల్ కూడా వెళ్లనున్నారు. బ్రిటన్ పర్యటన ముగిసిన అనంతరం మోదీ అటు నుంచి నేరుగా మాల్దీవుల పర్యటనకు వెళ్లనున్నారు.

## బీజేపీది బీసీ వ్యతిరేక నైజం





**హైదరాబాద్, జూలై 22:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు సాధ్యం కాదనే బీజేపీ వ్యాఖ్యలతో ఆ పార్టీ బీసీ వ్యతిరేక నైజం బయటపడిందని పలువురు కాంగ్రెస్ నేతలు విమర్శించారు. రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే రిజర్వేషన్లు ఎందుకు అమలు కావో చూస్తామని సవాల్ విసురుతున్నారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చడం అసాధ్యమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఢిల్లీలో చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నేతలు మండిపడ్డారు. గతంలో తమిళనాడులో రిజర్వేషన్ల పెంపుదల సాధ్యమైనపుడు తెలంగాణలో ఎందుకు కాదని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు.

## పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు!

**హైదరాబాద్, జూలై 22:** రాష్ట్రవ్యాప్తంగా పట్టణాల్లో కూడా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామీణ ప్రాంతాల్లో మొదటి దశ కింద ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ కొలిక్కి రావడంతో తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. పట్టణాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించిన కార్యాచరణపై మంగళ వారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై దృష్టి సారించామన్నారు. పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసిస్తున్న చోటే జీ౦3 విధానంలో ఇళ్లను నిర్మించి ఇచ్చేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ స్థలాలతో పాటు ప్రైవేటు వ్యక్తులకు చెంది.. పేదల ఆధీనంలో ఉన్న స్థలాలు, కబ్జాకు గురైన ప్రాంతాలను కూడా గుర్తించాల న్నారు. సాధ్యమైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఇందుకోసం ప్రతి జిల్లా కలెక్టర్ ఒక ప్రత్యేక అధికారిని నియమించుకోవాలని సూచించారు. పట్టణాల్లోని అసెంబ్లీ స్థానాల పరిధిలో ఉన్న జనాభాను దృష్టిలో ఉంచుకుని అదనంగా ఇళ్లను మంజూరు చేయాల ని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధి లోని 166 మురికివాడల్లో సుమారు 42,432 మంది నివస ి స్తున్నారని వెల్లడించారు. హైదరాబాద్ జిల్లాలో 106, సంగారెడ్డిలో 5, మేడ్చల్ మల్కాజిగిరిలో 12, రంగారెడ్డిలో 26 మురికివాడల్లో సర్వే నిర్వహించి.. పేదలు 25,501 కచ్చా ఇళ్లలో ఉంటున్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్ని మురికివాడల్లో ఎంత భూమి అందుబా టులో ఉంది జీ౦3 విధానంలో ఎన్ని ఇళ్లను నిర్మించవచ్చు అనే అంశాలపై ఈ నెలాఖరులోగా పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. అలాగే ఈ 4 జిల్లాల్లో పరిధిలో కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోకి హైదరాబాద్ పరిధిలో ఉంటున్నవారెవరూ వెళ్లడం లేదని, ఫలితంగా 30 వేలఇళ్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇల్లు దక్కినా, అక్కడికి వెళ్లని వారికి నోటీసులు జారీ చేయా లని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను పూర్తిచే యాలని, అన్ని మౌలిక వసతులూ కల్పించి, మిగిలిపోయిన ఇళ్ల కేటాయి ంపులను ఆగస్టు నెలాఖరులోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం హౌసింగ్ కాలనీల తనిఖీ కోసం రూపొందించిన యాప్‌ను మంత్రి పొంగులేటి ఆవిష్కరించారు.

**తొలి దశలో జీహెచ్ఎంసీ పరిధిలో అమలు**
**పేదలు నివసిస్తున్న చోటే జీం3 పద్ధతిలో నిర్మాణం**
**4 జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటి సమీక్ష**
**అవసరమైన స్థలాలను గుర్తించాలని ఆదేశం**
**గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే పథకం తొలిదశ కొలిక్కి**

## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

**సాయంత్రం సోనియాగాంధీతో భేటీ**
**సుదీర్ఘకాలం తరువాత కలుస్తున్న సీఎం**



**హైదరాబాద్, జూలై 22** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంపై పార్టీ అధిష్టా నంతో చర్చించనున్నారు. అలాగే రిజర్వేషన్ల పెంపు, ఆవశ్యకతను తెలుపుతూ ఇండి కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. సాయంత్రం 5 గంటలకు ఏఐసీసీ కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహి ంచనున్నారు. రాష్ట్రంలోని పరిస్థితులు, సామాజిక వర్గాల వారీ వివరాలను ఎంపీలకు వివరించను న్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించుకుని కేంద్రానికి పంపిన రెండు బీసీ బిల్లులను ఆమోదించేలా పార్లమెంటులో చర్చ పెట్టాలని ఎంపీలను కోరనున్నారు. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీని కూడా కలిసి ఈ అంశంపై మాట్లాడనున్నట్టు సమాచారం. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం సాయంత్రమే సోనియా గాంధీని కలవనున్నారు. సుదీర్ఘకాలం తరువాత ఆమెను సీఎం కలుస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. చివరిగా గత ఏడాది మార్చిలో సోనియాను కలిసిన రేవంత్‌రెడ్డి.. మళ్లీ ఇన్నాళ్ల తరువాత కలుస్తున్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టాక సోనియాతో రేవంత్ భేటీ అవుతుండడం మూడోసారి మాత్రమే కావడం గమనార్హం. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై ఆమెతో చర్చించనున్నట్లు సమాచారం.

## బీసీ రిజర్వేషన్, డిక్లరేషన్ అంతా బోగస్



**హైదరాబాద్, జూలై 22:** బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలు, బీసీ డిక్లరేషన్ అంతా బోగస్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మంగళవారం మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో పార్టీ బీసీ నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా కేటీఆర్ మాట్లాడారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనలో కాంగ్రెస్ తెచ్చే చట్టం ఆమోదం పొందదని తెలిసినా, ఆర్డినెన్స్ పేరుతో కొత్త నాటకానికి తెరలేపిందన్నారు. బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీనీ అమలు చేయలేదని మండిపడ్డారు. బీసీలను మోసం చేయాలన్న దురాలోచనతో ఇప్పుడు కోర్టులు, చట్టపరమైన నిబంధనలు చూపిస్తూ తప్పించుకో వడానికి ప్రయత్ని స్తోందన్నారు. అప్పుడే పుట్టిన శిశువులు, బాలింతల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ కిట్లను పంపిణీ చేసిందని.. రేవంత్ సర్కారు దురుద్దేశంతోనే వాటిని నిలిపివేసిందని కేటీఆర్ మండిపడ్డారు. గురువారం తన జన్మదినాన్ని పురస్కరించుకొని పలువురికి ఆయన కేసీఆర్ కిట్లను అందజేశారు.

## కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ!

- 2018-19లో 199.15 కోట్ల విరాళాలపై పన్ను మినహాయింపు విషయంలో చుక్కెదురు
- గడువు ముగిశాక రిటర్న్స్ దాఖలు చేశారు - తద్వారా ఐటీ చట్టాన్ని పార్టీ ఉల్లంఘించింది
- ఆదాయపన్ను అప్పిలేట్ ట్రైబ్యునల్ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, జూలై 22:** పార్టీ విరాళాలకు సంబంధించి పన్ను మినహాయింపు విషయంలో కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 2018-19 ఆర్థిక సంవత్సరానికిగాను విరాళాల రూపంలో వచ్చిన రూ.199.15 కోట్ల ఆదా యంపై పన్ను మినహాయింపును ఇవ్వాలంటూ కాంగ్రెస్ పార్టీ చేసిన అప్పీలును ఆదాయపన్ను అప్పిలేట్ ట్రైబ్యునల్ (ఐటీఏటీ) తోసిపుచ్చింది. ఆ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఐటీ రిటర్న్స్‌ను 2018 డిసెంబరు 31లోపు దాఖలు చేయాల్సిందని, అయితే కాంగ్రెస్ పార్టీ గడువు ముగిసిన తర్వాత 2019 ఫిబ్రవరి 2న దాఖలు చేసిందని ఐటీఏటీ గుర్తుచేసింది. గడువు ముగిసిన తర్వాత రిటర్న్స్ దాఖలు చేయడం ద్వారా ఆదాయపన్ను చట్టంలోని సెక్షన్ 13-ఏలో నిబంధనలను కాంగ్రెస్ పార్టీ ఉల్లంఘించిందని, తద్వారా పన్ను మినహాయింపు పొందే అవకాశం లేదని ఐటీఏటీ తేల్చిచెప్పింది. సెక్షన్ 13-ఏలోని 139 (4బీ) ప్రకారం రాజకీయ పార్టీలు విరాళాల రూపేణా వచ్చిన ఆదాయంపై పన్ను మినహాయింపు పొందాలంటే తప్పనిసరిగా గడువు తేదీ లోపల రిటర్న్స్‌ను దాఖలు చేయాల్సి ఉంటుంది. అలాగే.. ఆదాయపన్ను చట్టంలోని సెక్షన్ 12-ఏ కింద స్వచ్ఛంద సంస్థలకు ఆలస్యంగా రిటర్న్స్ దాఖలుకు అవకాశం ఇస్తున్న విధంగానే పార్టీకీ ఇవ్వాలంటూ కాంగ్రెస్ చేసిన అప్పీలును ఐటీఏటీ తోసిపుచ్చింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో పార్టీ రూ.14.49 కోట్లను నగదు రూపంలో సేకరించిందని.. వీటిలో చాలామటుకు దాతకు రూ.2వేల చొప్పున పరిమితికి మించి స్వీకరించడం ద్వారా ఐటీ నిబంధనలను ఉల్లంఘించిందని ఐటీఏటీ పేర్కొంది.

# ఎమ్మెల్యే ఆదేశంతో మార్నింగ్ వాక్



**తొలి సమయం. వనపర్తి. జులై 22**
వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రెడ్డి ఆదేశాలమేరకు మార్నింగ్ వాక్ లో భాగంగా ఈరోజు అనగా నిన్న 4వ వార్డ్ నందు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్స్ ఎండి రహీం లక్కకుల సతీష్ మరియు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ పర్యవేక్షణలో 4వ వార్డ్ నర్సింగయ్ పల్లి మరియు బాల్ నగర్ లో కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు కలిసి 4వ వార్డులో పర్యటించి వార్డులో గల సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగిందిలిబి నర్సింగయ్ పల్లి ప్రజలు శివఆంజనేయ ఆలయ అభివృద్ధి పనులకు 50 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు, కొత్తగా సిసి రోడ్లు మరియు డ్రైనేజీ పనులు మంజూరు చేసినందుకు వనపర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి కి ప్రత్యకంగా ధన్యవాదాలు తెలియజేశారు అలాగే బాల్ నగర్ లో కొత్తగా సిసి రోడ్లు వేసినందుకువనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రెడ్డికి బాల్ నగర్ ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారుగతంలో 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి కూడా ఏనాడూ కూడా మా ఇంటి దగ్గరికి వచ్చి మా సమస్యలను తెలుసుకోలేదు ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో మా సమస్యలను తెలుసుకొని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం మాకెంతో సంతోషంగా ఉందని వార్డు ప్రజలు తెలిపారుబివార్డులో ఇంకా ఇందిరమ్మ ఇండ్లు కరెంటు స్తంభాలు వీధిలైట్లు మురికి కాలువలు పెన్షన్లు రేషన్ కార్డులు లాంటి సమస్యలు ఇంకా ఉన్న మా దృష్టికి తీసుకువస్తే వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రెడ్డి దగ్గరికి వెళ్లి మీ సమస్యలను వారికి తెలియజేసి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని వార్డు ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, వనపర్తి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్ వనపర్తి జిల్లా ఆర్టిఏ మెంబెర్ ఎండి జహంగీర్,మాజీ కౌన్సిలర్ నక్క రాములు, ఎస్సీ సేల్ అధ్యక్షులు గంధం కృష్ణబాబు,1వ వార్డ్ ఇంచార్జ్ చుక్క రాజు, 2వ వార్డ్ ఇంచార్జ్ రంజిత్ కుమార్, 3వ వార్డ్ ఇంచార్జ్ ఆర్.బి రవి సాగర్, 3వ వార్డ్ ప్రెసిడెంట్ ఖాజా సలావుద్దీన్, 15వ వార్డ్ ఇంచార్జ్ రఘు యాదవ్, 16వ వార్డ్ ఇంచార్జ్ ఆవుల రాజేష్, 17వ వార్డ్ ఇంచార్జ్ ఎండి ముఖీద్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దిలీప్ గౌడ్, ఎల్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# కాంగ్రెస్ ప్రభుత్వంలోలో రేషన్ కార్డులు అందజేత

**బచ్చన్నపేట జూలై 22 తొలి సమయం న్యూస్**
పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాని రేషన్ కార్డులు, కాం గ్రెస్ ప్రభుత్వంలో అందజేసి పేదల కల నెరవేరుస్తున్నామని కాంగ్రెస్ పార్టీ గోపాల్ నగర్ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ అన్నారు.గోపాల్ నగర్ గ్రామంలో మంజూరైన రేషన్‌కార్డులను లబ్ధిదారులకు జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలన్నింటికీ మూలమైన రేషన్‌కార్డులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రం వస్తే బతుకులు బాగుపడతాయని నమ్మించి మోసం చేసిన గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్కరేషన్‌కార్డు ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 5.60లక్షల నూతన రేషన్‌కార్డులు ఇస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పర్వతం యాదగిరి, పస్తం పోచయ్య, వల్లాల సత్యనారాయణ, వద్దిఎల్లయ్య, చింతల కర్ణాకర్, నాగభూషణం ,గంగరబోయిన మహేందర్, సిరిపాటి రామదాస్,



నీల జంపయ్య, నీల నవీన్, కళ్యాణం రామ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పడిగాపులు కాస్తున్న అన్నదాతలు




**తొలి సమయం తొర్రూరు జూలై 22.**
తొర్రూరు మండలం కేంద్రంలో రైతులకు కావలసిన ఎరువులు సకాలంలో రైతులకు అందటం లేదు అధికారుల నిర్లక్ష్యం వలన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులు నాట్లు వేసే సమయంలో ఎరువులు లేక రైతులు ఇబ్బందులు పడవలసి వస్తున్నది. కాంప్లెక్స్ ఎరువులైన డి ఏ పి, యూరియా ఫెర్టిలైజర్ షాప్ లో ముందు ఉదయం 8 నుండి సాయంత్రం వేళ వరకు రైతులు వేచియుం టున్నారు. ఇది అదునుగా కొంతమంది ఫెర్టిలైజర్ షాప్ వారు డి ఏ పి 1340 రేటుకు అమ్మ వలసింది పోయి 1500 వారు అమ్మడం జరుగుతుంది. కాంప్లెక్స్ కు అదనముగా వేరే వస్తువును అంటగట్టడం జరుగుతుంది. రైతులకు కావలసిన విఇవ్వటమే కాకుండా వారికి నచ్చిన మందులను ఇవ్వడం జరుగుతుంది. అధికారులు పూర్తి బాధ్యత వహించవలసిందిగా రైతులు ఆందోళన చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యూరియా కొరత మరియు కాంప్లెక్స్ ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచవల సిందిగా రైతులు కోరుచున్నారు. అధికారులు ధరల నియంత్రణ చేయవలసిన అధికారులు నిమ్మకు నీరేసినట్లు వివరిస్తున్నారు. అధికారుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రతి ఒక్కపెట్ లేజర్ షాపులో ధరల పట్టిక ఉండే విధంగా చూడాలి, అందులో రేటు మెన్షన్ చేసి ఉండాలి. ఇకనైనా అధికారులు స్పందించి రైతులకు కావలసిన ఎరువులు కొరత లేకుండా అధికారులు చూడాలి.

## గెస్ట్ ఫ్యాకల్టీకి ఈనెల 25న ఇంటర్వ్యూలు




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ జూలై 22**
ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల పాల్వంచలో ఖాళీగా ఉన్నటువంటి అతిధి అధ్యాపకుల పోస్టులకు ఈ నెల 25వతేదీన(శుక్రవారం )ఉదయం 10గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును అని, అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో కొత్తగూడెం లో ఉన్నటువంటి శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు హాజరు కాగలరని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ ఒక ప్రకటనలో తెలియజేశారు. పీహెచ్డీ/నెట్/సెట్ అర్హత కలిగి ఉన్నటువంటి వారికి ప్రాధాన్యత ఉంటుందని, అదేవిధంగా అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో ఓసి,బిసి వారికి పీజీలో 55 శాతం మార్కులతోనూ ఎస్సీ,ఎస్టీ వారు పీజిలో 50 శాతం మార్కులను కలిగి ఉన్న వారు మాత్రమే అర్హులని ఆమె తెలియజేశారు. ఇంటర్వ్యూలు కొత్తగూడెంలోని శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించబడును.సబ్జెక్టుల వారీగా పోస్టులు ఖాళీలు ఇలా ఉన్నాయి. కెమిస్ట్రీ-01, డైరీ సైన్స్-1,కామర్స్-01, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్-03, ఎకనామిక్స్-02, ఇంగ్లీష్-02, హిందీ-01, హిస్టరీ-01, ఫిజిక్స్-01, పొలిటికల్ సైన్స్-01, తెలుగు-01, జువాలజీ-01 మొత్తం 16 పోస్టులు ఉన్నాయి.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి కొండా సురేఖ

**తొలి సమయం వరంగల్ జూలై 22**
వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పలు ప్రాంతాల్లో ఇటీవల మృతుల కుటుంబాలను పరామర్శించారు.42వ డివిజన్‌లో కొండమీది రాజన్‌బాబు తల్లి మృతి చెందగా, కరీమాబాద్‌లో జర్నలిస్ట్ శ్యాంసుందర్ సతీమణి మరణించగా, తూర్పు కోటలో నలివెల హనుమంతు మృతిపడ్డారు.మంత్రి సురేఖ వీరి నివాసాలకు వెళ్లి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కొండ అభిమానులు పాల్గొన్నారు.



## చలో హైదరాబాద్ తెలంగాణ ఉద్యమ పోరాటం గన్ పార్క్ ముట్టడి




**తొలి సమయం నర్సింహులపేట జులై 22:**
నర్సింహులపేట మండలం లో నర్సింహులపేట పేట గ్రామంలో తెలంగాణ ఉద్యమా పోరాటం చలో హైదరాబాద్ గన్ పార్కు ముట్టడి కార్యక్రమనికి ,మండల అధ్యక్షులు బాణోత్ లాలూ మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ,తెలంగాణ ఉద్యమం పోరాటం చేసిన ఉద్యమ కారులకు ప్రభుత్వం హామీ ఇచ్చిన ,పెన్షన్ ,మరియు 250 గజల భూమి తక్షణమే ఇవ్వాలని బాణోత్ లాలూ ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు... మరియు ఈరోజు తెలంగాణ ఉద్యమ కారులు చలో హైదరాబాద్ గన్ పార్క్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొరారు...ఈ యొక్క కార్యక్రమంలో బాణోత్ లాలూ, సమ్మయ్య, ఖాజామియా, బొమ్మ గాని వెంకన్న, గుర్రం బిక్షం, వెంకట్. తధితారులు పాల్గొన్నారు...

## మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర 2వ మహాసభ వాల్ పోస్టర్స్ విడుదల

### టీఎంజే ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కాటే పాగా హుస్సేన్



**తొలి సమయం.. వనపర్తి.. జులై 22**
మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర మహాసభలను పాలిటెక్నిక్ కళాశాల మైదానంలోమాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటే పాగ హుస్సేన్.. అదేవిధంగా మాదిగ జర్నలిస్టు ఫోరం వనపర్తి జిల్లా అధ్యక్షుడు పోతుగంటి చెన్నయ్య ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ జర్నలిస్టు ఫోరం రెండవ మహాసభ ఆగస్టు 12 2025 నాడు హైదరాబాద్ నడిబొద్దున లో ఉన్న రవీంద్ర భారతిలో జరగబోవు మాదిగ జర్నలిస్టు ఫోరం రెండవ మహాసభకు మాదిగల ముద్దుబిడ్డ గౌరవనీయులు పెద్దలు అడ్లూరి లక్ష్మణ్ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ముఖ్య అతిథిగా వస్తున్నారు కావున మాదిగ జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాము ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు రాముడు.. శివశంకర్ అఖిల్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు

## బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నూతి శ్రీకాంత్ గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన:

**తొలి సమయం పెబ్బేరు**




ఏం రాజేంద్రప్రసాద్ యాదవ్ గారువనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.ఈరోజు హైదరాబాదులో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నూతి శ్రీకాంత్ గౌడ్ గారిని వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ వారితో శ్రీ నూతి శ్రీకాంత్ గౌడ్ గారు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల గురించి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాముల యాదవ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, విజయ్ గౌడు ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జయ్యారం అంబేద్కర్ కాలనీ గ్రూప్ సభ్యుడు సదినం శ్రీనివాస్ పిల్లల పంచ కట్టు

### మహెూత్సవానికి హాజరైన అంబేద్కర్ గ్రూప్ సభ్యులు



**జయ్యారం: జూలై 22 తొలి సమయం ప్రతినిధి కొమిరె ఉపేందర్**
జయ్యారం అంబేద్కర్ కాలనీ గ్రూప్ సభ్యుడు సదినం శ్రీనివాస్ ప్రస్తుత నివాసం హైదరాబాదులో అతని కుమార్తె మేఘనకు పుష్పాలంకరణ, కుమారులు మహేష్ హరీష్ లకు పంచ కట్టు మహెూత్సవ కార్యక్ర మానికి జయారం అంబేద్కర్ కాలనీ గ్రూప్, అధ్యక్షులు మెరుగు రమేష్, ఆకారపు రాము, మెరుగు వెంకన్న, జినక రమేష్, బల్గురి ఉపేందర్, మిట్టపల్లి వెంకట రాములు, సదినం యాకయ్య, మహంకాళి రాంబాబు, హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.

# షీ టీం అవగాహన సదస్సు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్

## నూతన చట్టాల గురించి బాల్య వివాహాలు అవగాహన సదస్సు,



**తొలి సమయం తొర్రూర్ జులై 22**

తొర్రూరు హై స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు షీ టీం గురించి నూతన చట్టాల గురించి బాల్య వివాహాలు మరియు సైబర్ నేరాలు గురించి అవగాహన సదస్సు, మరియు మాదకద్రవ్యాల వలన జరిగే అనర్థాల గురించి అవగాహన సదస్సు పోలీసు కళాబృందంచే నిర్వహిం చడం జరిగింది."మహబూబాబాద్ ఎస్పీసుదీర్ రామనాథ్ కేకన్ IPS సార్ ఆదేశానూ సరంగా జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్లి విద్యార్థిని విద్యార్థులు డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలపై అవగాహనను కలిగి ఉండాలి. మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరం:- తొర్రూరు సబ్ ఇన్స్పెక్టర్ జి. ఉపేందర్.లి మహిళల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం. :- షీ టీం ఎస్ఐ సునంద.లి మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు, అంటరానితనం గురించి అందరు అవగాహన కలిగి ఉండాలి :- కళాజాత బృందం.ఈ అవగాహన కార్యక్రమం నందు తొర్రూరు సబ్ ఇన్స్పెక్టర్ జి.ఉపేందర్ మరియు SHETEAM SI సునంద సంయుక్తంగా అవగాహన కార్యక్రమంను నిర్వహించినారు.ఈ కార్యక్రమం నందు వారు మాట్లాడుతూ షీ టీం గురించి గురించి వివరిస్తూ- విద్యార్థిని ,విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలపై ,షీ టీం విధుల గురించి, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా ,మైనర్ డ్రైవింగ్,) మత్తు పదార్థాలు, డ్రగ్స్ లపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దని ముఖ్యంగా విద్యార్థిని, విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మహిళల మరియు విద్యార్థినుల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థులు గుర్తించి చదువుపై శ్రద్ధ పెట్టాలని సూచించారు .దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100,షీ టీమ్ నెంబరుకు సంప్రదిం చాలని . ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పు డుఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి T-SAFE APP ( Travel Safe) ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలని,ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి ,వారి సమస్యలను పరిష్కరించు కొవాలని తెలపడం జరిగినది. ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలి అని షీ టీం ను సంప్రదించడానికి QR Code విధానాన్ని face book, Twitter, Instagram ఉపయోగించుకోవాలని,అలాగే సోషల్ మీడియా లో కూడా షీ టీం ను సంప్రదించవచ్చని తెలియచేయడం జరిగినది. ఇంకా ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్ మరియు సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు,1930, మరియు ఫోక్సో చట్టాల గురించి బాల్య గురించి 400మంది విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని... షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గొప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ సార్ మరియు హైస్కూల్ అధ్యాపక సిబ్బంది,షీ టీం సిబ్బంది రమేష్, పార్వతి సౌభాగ్యభరోసా స్టాఫ్ జ్యోత్స్న మరియు రేణుక, మహబూబాబాద్ జిల్లా కళాజాత బృంద సభ్యులు రాజు , తిరుపతి, పృధ్విరాజ్ ఆటపాటలతో మరియు మ్యాజిక్ షో లతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు తొర్రూర్ పోలీస్ స్టేషన్ ఏ.ఎస్.ఐ. ప్రభాకర్ రెడ్డి, హెచ్ సి సారయ్య, పోలీస్ కానిస్టేబుల్ పరమేశ్వర్ మరియు ఉమెన్ కానిస్టేబుల్స్ హైమా, భార్గవి,స్వాతి పాల్గొనడం జరిగింది.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

**- మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి**

**- మణుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్‌లో**

**- మణుగూరు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు జూలై 22**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రోజు మణుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా కాలనీలలోని ఇండ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది.ఇట్టి సోదాలలో సరిగ్గా పత్రాలు లేని 04 ఆటోలు,44 బైకులను సీజ్ చేసి జరిమానాను విధించడం జరిగిందన్నారు.అదేవిధంగా గంజాయి వంటి ప్రభుత్వ నిషేధిత పదార్థాలను కనుగొన డానికి నార్కోటిక్ డాగ్స్ ద్వారా సోదాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.అనంతరం అక్కడి స్థానికులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టవ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందిం చాలని కోరారు. అట్టి వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని అన్నారు.రాబోయే ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ గారి సూచనలు మేరకు ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగు తుందని తెలిపారు.తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు .మట్కా,జూదం ,బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు .ఇట్టి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయనితెలియజేసారు. ాలనీవాసు లందరూ కలిసి తమ తమ ప్రదేశంలో సీసీ కెమె రాలు ఏర్పాటు చేసుకొని నేరాలు నియంత్రణకు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 80 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి జూలై 22**



టేకులపల్లి మండలంలోని సులనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, ఔషధాల లభ్యత, పరిశుభ్రత, సిబ్బంది హాజరు, రోగుల రిజిస్టర్లు, డాక్టర్ల హాజరు పత్రాలు, ల్యాబ్ మరియు ఔషధ నిల్వల రికార్డులను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానిక కావలసిన పరికరాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ముత్యాల ఒపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యా ప్రమా ణాలు, మౌలిక వసతులు, శుభ్రత, ఉపాధ్యా యుల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చ టించిన కలెక్టర్ వారి పాఠ్య పుస్తకాలు, నోట్‌బుకులు పరిశీలించి, వారికి తెలుగు భాషలో రాయడం, చదవడం ఎంతవరకు వచ్చునో ప్రత్యక్షంగా పరీక్షించారు. విద్యార్థుల చేతిరాతను పరిశీలిస్తూ వారితో ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారు, భవిష్యత్తులో ఏం అవ్వాలను కుంటున్నారు అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ, విద్యార్థుల్లో అభ్యాసంపై ఆసక్తి పెంచేలా బోధన సాగాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరికీ చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం వంటి ప్రాథమిక నైపుణ్యాలు కలిగేలా వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తరగతుల్లో విద్యార్థుల ప్రతిభను మెరుగుపరిచే విధంగా తరచూ అధ్యయనం కొనసాగించాలని అన్నారు.అదే విధంగా పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, తాగునీటి సదుపాయం, విద్యుత్, మరుగుదొడ్ల వంటి మౌలిక వసతులను ఎప్పటికప్పుడు నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులు అధికంగా ఉండటం పాఠశాల తరగతులు సరిపోవడంలేదని పరిశీలించిన కలెక్టర్ అదనపు తరగతి గదుల నిర్మాణానికి తగిన ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**కొత్తగూడెంలో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు**

**ఎమ్మెల్యే కూనంనేనితో కలిసి పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 22**

భద్రాద్రి జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో పాటుగా పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రధానంగా మహిళల ఆర్థిక, సామాజిక, సాధికారతకే ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉత్సవంలా వడ్డీ లేని రుణాల పంపిణీ జరుగుతుందన్నారు. మహిళలను మహారాణులుగా గౌరవిస్తూ, వారికి ఆర్థికంగా స్వావలంబన కల్పించేలా అనేక మార్గాల్లో ముందడుగు వేస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత అందిస్తోందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉండి ముందుకు నడిపిస్తోందన్నారు. ఇదే క్రమంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ప్రమాద భీమా, రుణ భీమా కల్పనతో పాటు మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, పాఠశాలలు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, స్కూల్ యూనిఫామ్‌ల తయారీ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పనులు మహిళలకే అప్పగిస్తూ, వారికి ఉపాధి నిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కొత్తగూడెం ఆర్డిఓ మధు, డీఎస్ఓ రుక్మిణి, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్, చుంచుపల్లి లక్ష్మీదేవిపల్లి తాసిల్దార్ లు, మహిళా సంఘాలు సభ్యులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్‌లో స్వర్గీయ మహాకవి దాశరథికి కేటీఆర్‌తో కలిసి నివాళులు అర్పించిన ఎంపీ రవిచంద్ర మరియు బిఆర్ఎస్ ప్రముఖులు

**తొలి సమయం వరంగల్ జూలై 22**



"నా తెలంగాణ కోటి రతనాల వీణ" అని ఎలుగెత్తి చాటిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యులకు బీఆర్ఎస్ ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు.స్వర్గీయ దాశరథి శత జయంతి ఉత్సవాలలో భాగంగా తెలంగాణ భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, సబితా ఇంద్రారెడ్డి,వీ.శ్రీనివాస్ గౌడ్ తదితర ప్రముఖులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి కొండా సురేఖ

**తొలి సమయం వరంగల్ జూలై 22**



హనుమకొండ పేదలకు న్యాయం చేసే నిజమైన పాలన ఇందిరమ్మ రాజ్యమేనని, అదే విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తెలిపారు. రాంనగర్‌లోని తన నివాసంలో ప్రజల వినతులను స్వీకరించిన మంత్రి, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె, ప్రజల సమస్యలపై తక్షణ స్పందన కలిగేలా అధికారులను అలర్ట్ చేస్తున్నామని, గతంలో బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డులు, ఇళ్ల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగిన దుస్థితి మళ్లీ లేకుండా చూస్తున్నామని చెప్పారు.సన్నబియ్యం పథకం, కొత్త రేషన్ కార్డుల పంపిణీతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

# తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధిపై లోక్‌సభలో ఎంపీ కావ్య ప్రశ్న

**తొలి సమయం వరంగల్ జూలై 22**



న్యూఢిల్లీ,తెలంగాణలో పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధిపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో కేంద్రాన్ని ప్రశ్నించారు. దీనికి స్పందించిన కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద్, పారిశ్రామిక వృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.పరిశ్రమల మౌలిక సదుపాయాల అభివృద్ధికి వ్యూహాత్మక ప్రణాళిక అమలులో ఉన్నదని, ప్రాజెక్టుల పురోగతిపై త్వరలో మరింత సమాచారం ఇస్తామని చెప్పారు. ఎంపీ కావ్య, పారిశ్రామిక కారిడార్ల ద్వారా యువతకు ఉపాధి, ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు

## తలసాని నివాసంలో బీసీ ప్రముఖులతో కేటీఆర్ సమీక్ష



తొలి సమయం వరంగల్ జూలై 22
హైదరాబాద్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావు బీసీ ప్రముఖులతో తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో సమావేశమయ్యారు. బోనాల సందర్భంగా జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించామని కేటీఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, జోగు రామన్న, ఇతర నేతలు పాల్గొన్నారు.

## యూరియా సరిపడా ఉంది రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదు కలెక్టర్ డాక్టర్ సత్య శారద



తొలి సమయం వరంగల్ జూలై 22
జిల్లాలో పంటల సాగుకు అవసరమైన యూరియా పూర్తిగా అందుబాటులో ఉందని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కాకండా భరోసా కల్పించారు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద. నల్లబెల్లి వ్యవసాయ సహకార సంఘం సొసైటీని మంగళవారం?చోట తనిఖీ చేసిన ఆమె, యూరియా నిల్వలు, విక్రయాలు, ధరలు, ఇతర ఎరువుల అందుబాటును పరిశీలించారు. ఇటీవల నల్లబెల్లిలో యూరియా కొరతపై వార్తలు వెలువడిన నేపథ్యంలో కలెక్టర్ స్వయంగా విచారణకు వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, “జిల్లాలో మొత్తం 1.71 లక్షల ఎకరాల్లో పత్తి, మొక్కజొన్న తదితర పంటలు సాగవుతున్నాయి. ఎకరాకు ఒక బస్తా (45 కిలోల) యూరియా అవసరమవుతుంది. ప్రస్తుతం రైతులు ముందుగానే యూరియా కొనుగోలు చేస్తున్నారని, అందుచేత తాత్కాలికంగా కొందరికి ఇబ్బందులు వచ్చాయి. కానీ సరఫరాలో ఎలాంటి కొరత లేదు” అని తెలిపారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 16,865 మెట్రిక్ టన్నుల యూరియా అందగా, 11,171 మెట్రిక్ టన్నులను ఇప్పటికే రైతులకు పంపిణీ చేశామని చెప్పారు. హాకా, మార్క్‌ఫెడ్ కేంద్రాలు, ప్రైవేట్ డీలర్ల ద్వారా యూరియా అందిస్తామని పేర్కొన్నారు. ఎవరైనా బ్లాక్ మార్కెట్ చేస్తే, అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ వెంట డీఏఓ అనురాధ, డీసీఓ నీరజ్, ఆర్డీఓ ఉమారాణి, ఏవో రాజిత తదితర అధికారులు ఉన్నారు.

## ప్రతి కాలనీని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తాం ఎమ్మెల్యే నాయిని



తొలి సమయం హనుమకొండ జూలై 22
ప్రతీ అభివృద్ధి కార్యక్రమం, సంక్షేమ పథకాన్ని పార్టీలకతీతంగా అమలు చేస్తున్నామని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం 57వ డివిజన్ అశోక కాలనీలో పర్యటించిన ఆయన, కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. కాలనీలో సైడ్ డ్రైనేజీలు, అంతర్గత రోడ్లు, విద్యుత్, నీటి సదుపాయాలపై కాలనీ వాసులతో నాయిని మాట్లాడారు. అనంతరం ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. “నన్ను గెలిపించిన సమయంలో మీరు చూపిన అ%ఖుతీఎ%కి అతీత మద్దతు గుర్తు ఉంచుకుంటూ, ప్రతీ కాలనీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నాను,” అని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మరింత బలమిచ్చేలా ప్రజలు చురుకుగా మద్దతివ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు బంక సతీష్ యాదవ్, నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది : తహశీల్దార్ రాజు

తొలిసమయం కొత్తగూడ జులై 22



రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని కొత్తగూడ మండల తహశీల్దార్ రాజు అన్నారు. మండలంలోని లబ్ధిదారులకు 691 నూతన రేషన్ కార్డులు మంజూరైనట్లు తెలిపారు. అర్హత కలిగిన లబ్ధిదారులు మీసేవ కేంద్రాల్లో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంత్రి సీతక్క ఆధ్వర్యంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ ఉంటుందన్నారు.

## రైతుల్ని ఇబ్బందిపెడితే కఠిన చర్యలు మంత్రి పొన్నం ప్రభాకర్ పొంగులేటి

తొలి సమయం హనుమకొండ జూలై 22
భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణపై మంత్రులు జిల్లాకలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూ భారతి చట్టాన్ని పకడ్బందిగా అమలు చేయాలని, దరఖాస్తులను తిరస్కరించేటప్పుడు సరైన కారణాలు





తప్పనిసరిగా తెలియజేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. రైతులను ఇబ్బందిపెట్టే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్లకు అవసరమైన ఉచిత ఇసుక లబ్దిదారులకు సమీపంలోనే అందేలా చూడాలని సూచించారు. బేస్‌మెంట్ కోసం మట్టి తీసుకుం టున్న వారి మీద కేసులు వేయరాదని కలెక్టర్లు, పోలీసులను ఆదేశించారు. హాస్టళ్లలో నాణ్యమైన భోజనం అందించాలన్న సీఎం ఆదేశాల మేరకు మంత్రులు హాస్టళ్లలో పర్యవేక్షణ కట్టుదిట్టం చేయాలని చెప్పారు. రేపటి మహాలక్ష్మి ఉత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా బస్టాండ్లలో వేడుకలు నిర్వహించనున్నారు.

# సీజనల్ వ్యాధులను అరికట్టాలి

### ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు)రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ (మాజీ జెడ్పిటిసి)

తొలి సమయం, ఇల్లందు. జూలై, 22.
ఈరోజు ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) జిల్లా అధ్యక్షురాలు ఎదలపల్లి సావిత్రి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీకి మాజీ జెడ్పిటిసి ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు)రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణక్క హాజరై మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు విష జ్వరాలు పల్లెలలో విజృంభిస్తున్నటువంటి తరుణంలో ప్రభుత్వం అధికారులు తక్షణమే పల్లెలపై దృష్టి కేంద్రీకరించి జిల్లా పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సీజనల్ వ్యాధులకు సరిపడా మందులను మరియు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి ఎప్పటికీ అప్పుడు ప్రజలకు డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సీజనల్ వ్యాధులను అరికట్టుటకు ఏజెన్సీ గ్రామాలలో పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని అధికారులని వారి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా పలు అంశాలపై




వారు తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు ఈ సమావేశంలో ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు)జిల్లా నాయకురాలు కోరం ముత్తక్క. పిల్లి రమ తదితరులు పాల్గొన్నారు.

# జులై 23న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి!

### ప్రభుత్వ మరియు ప్రయివేట్ విద్యాసంస్థలు బంద్ లో స్వచ్ఛందంగా పాల్గొనాలి




తొలి సమయం నరసింహుల పేట జూలై 22 2025
ఈరోజు PDSU ఆధ్వర్యంలో నరసింహుల పేట మండల కేంద్రంలో ఈ బందును విజయవంతం చేయాలని మీడియా ద్వారా పిలుపునివ్వడం జరిగింది ఈ సందర్భంగా లిPDSU జిల్లా అధ్యక్షులు మాదారపు నాగరాజు మాట్లాడుతూ......లి విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని ఈనెల 23న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డీఈవో పోస్టులను భర్తీ చేయాలనీ, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ, పెండింగ్ ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలనీ, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి నిధులు ఇవ్వాలనీ, పెండింగ్ మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలనీ, అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహాలకు సొంతభవనాలను నిర్మించాలనీ, గురుకులాలలో అశాస్త్రీయంగా తీసుకువచ్చిన సమయ పాలనను మార్చాలనీ, బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిల ను తక్షణమే విడుదల చేయాలనీ, ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు ఇవ్వాలనీ, ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలనీ, నూతన జాతీయ విద్యా విధానం 2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్, లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని తదితర డిమాండ్లతో ఈ బంద్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ బంద్ కు విద్యార్థులు, విద్యాసంస్థల యాజ మాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించి ఈ నెల 23న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బ%శీ%ద్ ను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్. నరసింహులు. వెంకటేష్. శామ్. అశోక్ పాల్గొన్నారు

# సాహితీ దిగ్గజం దాశరథి కృష్ణమాచార్య జయంతి

తొలి సమయం, ఇల్లందు.జూలై, 22.
పీడిత ప్రజల గొంతుకగా జీవించిన దాశరథి కృష్ణమాచార్య జయంతి సందర్భంగా పురస్కరించుకొని ఈరోజు భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ వారి కార్యాలయం నందు భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులతో కలిసి దాశరధి కృష్ణమాచార్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు...ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు శ్రీ దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ....'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని ఎలుగెత్తి చాటిన మహాకవి దాశరథి కృష్ణమాచార్య గారు అని అన్నారు. కవిగా, రచయితగా తన రచనలతో ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి,నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అక్షర యుద్ధం సాగించి, ధిక్కార స్వరం వినిపించిన వైతాళికుడు దాశరథి కృష్ణమాచార్యులు గారు అని అన్నారు. పీడిత ప్రజల గొంతుకగా జీవించిన దాశరథి గారు తెలంగాణ ప్రజల ఉద్యమ స్ఫూర్తికి ప్రతిరూపం దాశరథి కృష్ణమాచార్యులు గారు అని,అంతటి మహాకవిని బీఆర్ఎస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించి వారి పేరిట సాహితీ పురస్కారాన్ని ఏర్పాటు చేసి, వారి జయంతిని (జూలై 22) అధికారికంగా నిర్వహించిన బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ది అని గుర్తు చేశారు. ఆ



మహనీయుడి రచనలను, వారి పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందిఅని అన్నారు. నివాళులర్పించిన వారిలో 11వార్డు మాజీ కౌన్సిలర్ జె కె శీను, టి బి జి కె ఎస్ సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎస్ రంగనాథ్, టి బి జి కె ఎస్ ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జాఫర్ హుస్సేన్, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, మహమ్మద్ జబ్బార్, సోషల్ మీడియా విభాగం మరియు యువజన నాయకులు గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరి ప్రసాద్, 2 వార్డ్ మాజీ కౌన్సిలర్ శ్రీమతి కటకం పద్మావతి, కడకంచి వీరస్వామి, ఇల్లందు పట్టణ యువజన నాయకులు సన రాజేష్,మునిగంటి శివ, లలిత్ కుమార్ పాసి, ఎస్.కె చాంద్ పాషా, నెమలి నిఖిల్, వార రమేష్, రామ్ లాల్ పాసి, కిషన్ పాసి, కోండ్రు రవి కాంత్, ఇల్లందు మండలం నాయకులు ములుగుండ్ల ఉపేందర్ రావు, భూకే కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడ కేజీబీవీ కళాశాలలో ఒకేషనల్ కొరకు స్పాట్ అడ్మిషన్లు

తొలిసమయం కొత్తగూడ జులై 22
పదవ తరగతి పాసైన బాలికలకు బంగారు భవితకు తొలి అడుగు ఇంటర్ ఒకేషనల్ కోర్సు అని కేజీబీవీ కళాశాల ప్రత్యేక అధికారి సౌమ్య అన్నారు. మంగళవారం ఓ ప్రకటనలో కళాశాల ప్రత్యేక అధికారి సౌమ్య మాట్లాడుతూ..మండలంలోని పోలారం కేజీబీవీ కళాశాలలో ఇంటర్ ఒకేషనల్ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు ప్రారంభమైనవని పదవ తరగతి పాసైన బాలికలకు ఇది ఒక సువర్ణావకాశం అంటూ స్పాట్ అడ్మిషన్లు కొనసాగనున్నాయి. కేవలం 25 సీట్లు మాత్రమే ఉన్నాయని అర్హత కలిగిన బాలికలు అన్ని ధ్రువీకరణ పత్రాలతో వెంటనే కళాశాలను సంప్రదించండి. అంటూ గతేడాది మా పాఠశాల పదవ తరగతి బాలికలకు నూరు శాతం ఫలితాలతో జిల్లాను కేజీబీవీ కళాశాల గర్వపడేలా చేసిందనీ ఉచిత వసతి నాణ్యమైన విద్య అద్భుత భవిష్యత్తు అని అన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101